ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు – కేంద్రకారాగారం , రాజమహేంద్రవరం – **బొండాడ నాగరాజు S/o సుబ్బారావు(లేట్), ఖైదీ నెంబర్.801**– పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్. 151 **తేది:14.02.2022**

ఈ క్రింది వాటిని చూడండి:-

1.ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.1201, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:27.12.2021.

2. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్99, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:28.01.2022.

3. బొండాడ మరియమ్మ, M/o **బొండాడ నాగరాజు, ఖైదీ నెంబర్. 801**, కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం వారి యొక్క ధరఖాస్తును, శ్రీ దూలం నాగేశ్వర రావు, యం.ఎల్.ఎ, 73-కైకలూరు అసెంబ్లీనియోజకవర్గం, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ వారి ద్వార, తేదీ:29.01.2022.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా జైలులో వుంచిన **బొండాడ నాగరాజు, ఖైదీ నెంబర్. 801**, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను, పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.99, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:28.01.2022** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరి కొంత కాలం అనగా **15.02.2022 నుండి 01.03.2022** వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది **మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్యులు ఇవ్వబడవు.** ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రతికూల నివేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, కృష్ణా జిల్లా వారిని ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

కుమార్ విశ్వజిత్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికీ :-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, కృష్ణా జిల్లా, మచిలీపట్నం.

జిల్లా ప్రొబేషను అధికారి, బాలల సంక్షేమం,సంస్కరణలు, సర్వీసులు

మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, గులాబి తోట, దుర్గాపురం,

విజయవాడ,ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : బొండాడ నాగరాజు, ఖైదీ నెంబర్. 801,

డో.నెం.1-0, మెయిన్ బజార్, భుజబలపట్నం- గ్రామం, కైకలూరు- మండలం, కృష్ణా జిల్లా.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

విభాగాదికారి